# ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్



అమ్మా నీ ఓటు అభివృద్ధి చేస్తున్న కారు గుర్తుకే వేయాలని అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్ ఆనంద్‌కుమార్ గౌడ్



ప్రచారంలో భాగంగా దోశ వేసి కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి ఆనంద్‌కుమార్ గౌడ్



## ఉండమ్మా బొట్టు పెడుతా..

డోర్ టు డోర్ బొట్టు కార్యక్రమంలో భాగంగా మహిళా ఓటరుకు బొట్టు పెట్టి నాంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్‌ను బలపర్చేందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న నాయకులు - సుల్తాన్‌బజార్, నవంబర్ 21

మెహిదీపట్నం / సుల్తాన్‌బజార్, నవంబర్ 21 : ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ కృషి చేసిందని నాంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం మల్లేపల్లి, రెడ్ హిల్స్, అహ్మద్‌నగర్ డివిజన్లలో బీఆర్ఎస్ అభ్యర్థి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. చింతల్‌బస్తీలో దోస బండి వద్ద ఆనంద్‌కుమార్ గౌడ్ దోసలు వేసి అందరినీ ఆకర్షించారు. పాదయాత్రలో సీనియర్ నాయకులు సి. సంజయ్, అహ్మద్‌అలీ పాల్గొన్నారు.



లంగర్‌హౌస్‌లో కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్రకృష్ణను భారీ దండతో సన్మానించిన యువనాయకుడు సాయికిరణ్



కార్వాన్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయేది తెలంగాణ ప్రజా ప్రభుత్వమైనటువంటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కార్వాన్ నుంచి ఈ సారి బీఆర్ఎస్ గెలిచేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, ప్రజల సంక్షేమాని కృషి చేస్తున్నారన్నారు. - కార్వాన్, నవంబర్ 21



### లంగర్‌హౌస్‌లో బీఆర్ఎస్ ప్రచారం

మెహిదీపట్నం, నవంబర్ 21 : ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ వేల కోట్ల రూపాయలతో అభివృద్ధిని చేపట్టారని కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ అన్నారు. లంగర్‌హౌస్ డివిజన్‌లో మిత్ర కృష్ణ జోరుగా ప్రచారం నిర్వహించారు. యువనాయకులు బోగి సాయి కిరణ్ మిత్ర కృష్ణను భారీ దండతో సన్మానించారు. ఈ ప్రచారంలో నాయకులు చంద్రకాంత్, కృష్ణదాస్, వినోద్, నంతోట పల్లవి, కోయల్‌కార్ గోవింద్ రాజ్, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.



జంగమ్మెట్ డివిజన్ పరిధిలో శివగంగానగర్ శ్రీ లక్ష్మణేశ్వర స్వామి ఆలయంలో చాంద్రాయణగుట్ట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డి ఆయన సతీమణి శోభారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పూజలు చేశారు. బస్తీల్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. గులాబీ శ్రేణులు స్వరూప రాంసింగ్, సభావత్ గిరిధర్ నాయక్ పాల్గొన్నారు. - చాంద్రాయణగుట్ట, నవంబర్ 21

●●●



యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి మంగళవారం రాత్రి గౌలిపుర డివిజన్ హనుమాన్ నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఉప్పుగూడ అండర్ బ్రిడ్జి సమీపంలో ఓ చేపల దుకాణంలో కొద్దిసేపు చేపలను నూనెలో వేస్తూ వినూత్న ప్రచారం చేశారు. - చాంద్రాయణగుట్ట, నవంబర్ 21

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి




నేచర్ ఇండక్షన్ క్యాంపు ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తున్న పర్యావరణ శాస్త్రవేత్త, ది ఎర్త్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సాయిభాస్కర్‌రెడ్డి, ఆయిస్టర్ సంస్థ అధ్యక్షుడు సునీల్ సింగాడే

సుల్తాన్‌బజార్, నవంబర్ 21 : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవడంతో పాటు ఒక ఎర్త్ లీడర్‌గా తయారుకావాలని పర్యావరణ శాస్త్రవేత్త, ది ఎర్త్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సాయి భాస్కర్‌రెడ్డి అన్నారు. ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివా ల్యుయేషన్ పర్యావరణ సంస్థల ఆధ్వర్యంలో ది ఎర్త్ సెంటర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన నేచర్ ఇండక్షన్ క్యాంపు మంగళవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. అడవుల సంరక్షణ, భూతల్లి పండుగ, ఒక రోజు నేచర్ క్యాంపు వంటి అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ సింగాడే మా ట్లాడుతూ.. ప్రతి నెలలో క్యాంపులను నిర్వహించి విద్యార్థులకు ప్రకృతి (నేచర్) గొప్పతనాన్ని తెలియ జేస్తున్నామని అన్నారు. సహకరిస్తున్న సీజీఆర్ సంస్థ లీల లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయిస్టర్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సోహైల్, రాష్ట్ర వర్కింగ్ బాడీ సంయుక్త కార్యదర్శి భాగ్యశ్రీ, తెలంగాణ మహిళా విశ్వవి ద్యాలయం సభ్యురాలు తవిటి శ్రావణి, దరక్షన్ ఫాతిమా, అక్షిత,పద్మిని,నిజాం కళాశాల సభ్యులు ప్రీతి, రాజు, గణేశ్, లీఫ్ ఎడ్యుకేషన్ సెంటర్ నిర్వాహకులు రజనీకాంత్, సీజీఆర్ సంస్థ ప్రతినిధులు బీరేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రచారంలో..ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



మల్లేపల్లి, ఆసిఫ్‌నగర్ డివిజన్లలో మంగళవారం నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ మాజీద్ హుస్సేన్‌తో కలిసి హైదరాబాద్ ఎంపీ.అసదుద్దీన్ ఒవైసీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగిన అసదుద్దీన్ ఒవైసీ మాజీద్ హుస్సేన్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, ఎండీ.మూసా, ఆరిఫ్ రిజ్వాన్ వారితో ఉన్నారు. - మెహిదీపట్నం, నవంబర్ 21

●●●

## అభివృద్ధిని అందిస్తాం



కార్వాన్ ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్, నానల్ నగర్ కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్‌తో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. నానల్‌నగర్, టోలిచౌకి, గోల్కొండ, లంగర్‌హౌస్ డివిజన్లలో కౌసర్ మొహినుద్దీన్ పర్యటించి ప్రజలను ఓట్లు అడిగారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధిని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వజీఉజ్జమాసిద్దిఖీ, మహ్మద్ హరూన్ ఫర్హాన్, అబ్దుల్ సలాం ఖాలేదీ పాల్గొన్నారు. - మెహిదీపట్నం, నవంబర్ 21



కార్వాన్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించిన ఎంఐఎం అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌తో పాటు మజ్లిస్ నాయకులు, కార్యకర్తలు. - కార్వాన్, నవంబర్ 21

●●●

## రమేశ్ జైస్వాల్‌ను పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ దాఖలు

నాంపల్లి కోర్టులు, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : నాంపల్లి పీఎస్ పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 10 మంది మరణించిన ఘటనలో యజమాని రాజేశ్ జైస్వాల్‌ను 4 రోజుల పోలీస్ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పీపీ మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. నిందితుడి తరపు న్యాయవాదికి నోటీసులు జారీ చేయాలని 12వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేశారు. అపార్ట్‌మెంట్‌లోని గోదాంలో నిల్వఉన్న రసాయన వల్ల ప్రమాదం సంభవించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి సమాచారం సేకరించాల్సి ఉన్నదని, నిందితుడు నిల్వ చేసిన రసాయనాల విషయంపై విచారణ చేపట్టాల్సి ఉన్నదన్నారు పిటిషన్‌లో వివరించారు. ఈ పిటిషన్‌పై వాదనలను కోర్టు బుధవారానికి వాయిదా వేసింది. నిందితుడి ఆరోగ్య పరిస్థితి నేపథ్యంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే.

●●●

## ప్రశాంత్ బెయిల్ పిటిషన్ తిరస్కరణ

నాంపల్లి కోర్టులు, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ) : టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసులో 16వ నిందితుడు సాన ప్రశాంత్ అలియాస్ ప్రశాంత్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ 12వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జి.ఈశ్వరయ్య మంగళవారం తీర్పు ప్రకటించారు. పీపీ కృష్ణయ్య చేసిన వాదనల్ని ఏకీభవించిన కోర్టు బెయిల్ పిటిషన్‌ను నిరాకరించింది. నిందితుడి నుంచి సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని, అదేవిధంగా విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో బెయిల్‌ను మంజూరు చేయలేమని కోర్టు తీర్పులో పేర్కొంది. ప్రధాన నిందితుడు పులిదిండి ప్రవీణ్‌కుమార్‌తో ఏర్పడిన పరిచయాల వల్ల ఇంకెంత మందికి ప్రశ్నపత్రం అందిందన్న కోణంలో దర్యాప్తు కొనసాగుతున్నదని సిట్ అధికారులు దాఖలు చేసిన కౌంటర్‌లో వెల్లడించారు. ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకోదని తెలిపింది. తన కూతురి ఆరోగ్యం కోసం భారత్‌కు వచ్చిన సందర్భంలో నిందితుడిని విమానాశ్రయంలోనే అరెస్టు చేసి, సిట్ పోలీసులకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రవీణ్, ప్రశాంత్ మాత్రమే రిమాండ్ ఖైదీలుగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు. మూడో బెయిల్ పిటిషన్‌కు న్యాయవాది సిద్ధమవుతున్నారు.